క్లుప్తంగా

వరద బాధితులకు ఆహార ప్యాకెట్ల సరఫరా



పులిహోర ప్యాకెట్లను తయారు చేస్తున్న దృశ్యం

భీమవరం: విజయవాడ వరద బాధితులకు భీమవరం పట్టణంలోని విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ, బీవీ రాజు ఫౌండేషన్ గురువారం 5 వేల ఆహార ప్యాకెట్లను పంపించినట్లు సొసైటీ డైరెక్టర్స్ పి.శ్రీనివాసరాజు, జె.ప్రసాదరాజు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు పులిహోర, టమాటా రైస్ ఆహార ప్యాకెట్ల తయారీలో పాలు పంచుకుంటున్నారన్నారు.

భార్గవ్ హోటల్ ఆపన్న హస్తం

కాళ్ల: మండలంలోని జువ్వలపాలెంలో గల శ్రీభార్గవ్ ఫ్యామిలీ రెస్టారెంట్ యాజమాన్యం వరద బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు ముందుకు వచ్చింది. ఈ మేరకు గురువారం వరద బాధితులకు తమ వంతు సాయంగా 1000 ఆహార పొట్లాలు, వాటర్ బాటిల్స్, పండ్లు విజయవాడ సింగ్‌నగర్ ఏరియాలో పంపిణీ చేసినట్లు యాజమాన్యం తెలిపారు. దాతలు ముందుకొచ్చి వరద బాధితులను ఆదుకోవాలని వారు కోరారు.

ఎస్సీ వర్గీకరణ విరమించుకోవాలి

భీమవరం: రాజకీయ కక్షతో ఎస్సీ కులాల మధ్య చిచ్చు పెట్టేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తున్నాయని జేఏసీ సభ్యులు తాళ్లూరు మధు, గంటా సుందర్ కుమార్, కాటన్ స్టాన్లీ బడుగు అశోక్ పట్టెం సుభాకర్ పేర్కొన్నారు. భీమవరంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో మాల యోధుల జేఏసీ సమావేశం గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో బిరుదు గడ్డ రమేష్ బాబు, పాలవెల్లి మంగ, దాన విద్యాసాగర్, మురాల రత్నం రాజు, గరికిముక్కు మేరీ అలీషా,పిల్లి అమూల్యరావు, మైలా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు నమోదు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం అదనపు కట్నం కోసం వేధిస్తున్న భర్తపై భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం కొవ్వాడ అన్నవరం గ్రామానికి తాలిమట్ల ఏస్తేరు రాణికి, శ్యాంబాబుతో 17 సంవత్సరాల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఏస్తేరు రాణిని భర్త శ్యాంబాబు ఇటీవల అదనపు కట్నం కోసం వేధిస్తుండటంతో ఆమె ఫిర్యాదు మేరకు ఎస్సై ఐ.వీర్రాజు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

ప్రసన్న దుర్గకు ఉత్తమ అవార్డు

ఆకివీడు: మండలం సిద్ధాపురంలోని ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయురాలు బి.ప్రసన్న దుర్గ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, కలెక్టర్ నాగ రాణి చేతుల మీదుగా అందుకున్నారు. ఎస్పీ అదనాన్ నయీమ్, జిల్లా విద్యాశాఖాధికారిణి నాగమణి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఉపసర్పంచ్ ఇందుకూరి నారాయణరాజు, మాజీ సర్పంచ్ జంపన సత్యనారాయణరాజు, భూపతిరాజు బుజ్జి రాజు, తోట శివాజీ అభినందించారు.

ఉత్తమ గురువులకు సత్కారం



ఎస్.శామ్యూల్ జాన్సన్, ఆర్‌వీ సూర్యనారాయణ, ఎ.మణిక్యమ్మ, బి.చంద్రశేఖర్, బి.సుబ్బారావు, కె.వెంకటరావులను సత్కరించిన కేంద్ర మంత్రి, కలెక్టర్, ఎస్పీలు

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. విద్యాశాఖలో ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, కలెక్టర్ నాగరాణి, ఎస్పీ నయీం అస్మీ ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

\- భీమవరం



ఎస్.సూర్యనారాయణ, డి.చింతయ్య, ఎం.బలరాముడు, పి.హరిబాబు, ఎన్‌బీ రత్నకుమారి, పి.రాధాకృష్ణ



ఎ.ఏసేపు, కె.రవికుమార్ వర్మ, జె.సునీత, పి.ధనలక్ష్మి, పి.కోటేశ్వరరావు, ఎం.రామచంద్రరావు



వై.సత్యనారాయణ, టి.వినోద, డీఎం గంగాప్రసాద్, డి.ఝాన్సీ విజయకుమారి, డీవీఎస్ఎస్‌వీ ప్రసాదరాజు, జీఎన్.మారేశ్వరరావు



పి.కోటేశ్వరరావు, ఆర్.వెంకన్నబాబు, ఎ.జ్యోతి, పి.శ్రీనివాస్, వి.కిషోర్ బాబు, పి.కిషోర్



ఆర్.కృష్ణమోహన్, టి.విక్టర్‌బాబు, కె.నిర్మల, డీవీ సత్యనారాయణ, జి.బేబి ప్రశాంతి, సీహెచ్ఎస్‌వీఎస్ హరిరాజా



బీవీఎల్ ప్రసన్నదుర్గ, పి.వాణి పుణ్యవతి, వి.సూర్య కుమార్, కె.రామ్మోహనరావు, జి.శ్రీనివాస్, పి.కనక మహాలక్ష్మి



బి.రవి ప్రసాద్, ఎస్‌కే బాల ఈశ్వరయ్య, బి.రామకృష్ణ, బి.శ్రీనివాస్, కె.శ్రీదేవి, పి.గురుమూర్తి



కె.శ్రీనివాసరావు, కె.రాజశేఖర్, సీహెచ్ భాను ప్రకాష్, ఎం.సుధీర్ బాబు, వై.శ్రావణి, టీవీ భద్రాచార్యులు



కె.సాయిరెడ్డి, సీహెచ్‌వీ సత్యనారాయణ, జి.సుధాకర్, ఎంవీవీఎస్ఆర్ రాజరాజేశ్వరరావు, కె.సుధారాణి, రామాయణం శ్రీనివాస్



పి.శ్యామ్ సుందర్



డీఈఓ నాగమణి

మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి



మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న దృశ్యం

భీమవరం: పర్యావరణ పరిరక్షణ దృష్టిలో పెట్టుకొని వినాయచవితి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలను ఉపయోగించాలని మావుళ్లమ్మ దేవస్థానం మాజీ అధ్యక్షులు కార్మూరి సత్యనారాయణమూర్తి, తటవర్తి మాణిక్యాలరావు అన్నారు. భీమవరంలో గురువారం శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమరంలో చెరుకువాడ రంగసాయి, గాదిరాజు రంగరాజు, పులపర్తి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వి.వి.జె సోమరాజు అన్నారు. స్థానిక ఆదివారం మార్కెట్ లో శ్రీ వేణు గోపాలస్వామి దేవాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మట్లపూడి సత్యనారాయణ, నందమూరి రాజేష్, బోండా శ్రీరామ్ , తాళ్లపూడి గాంధీ, పేరిచెర్ల రామకృష్ణంరాజు, బోనం పాండురంగారావు, కటికిరెడ్డి వెంకటరత్నం , కడియం ఈశ్వరరావు, ఓలేటి లక్ష్మణరావు, బంగార్రాజు, బొడ్డు ప్రసాద్, లక్ష్మణ వర్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ





కాళ్ల పీహెచ్‌సీలో రికార్డులు తనిఖీ చేస్తున్న జిల్లా వైద్యాధికారి మహేశ్వరరావు, గర్భిణిని పరీక్షిస్తున్న డాక్టర్ సునీల్

కాళ్ల: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ డి.మహేశ్వరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. శిథిల స్థితిలో ఉన్న ఆసుపత్రి భవనాన్ని పరిశీలించారు. రికార్డులను పరిశీలించి ఆసుపత్రికి వస్తున్న ఓపీ, ఫీవర్ కేసులపై వైద్యాధికారి డాక్టర్ ఎస్.సునీల్‌తో చర్చించారు. ఆసుపత్రికి వస్తున్న రోగులతో స్నేహ పూర్వకంగా మెలగాలని సిబ్బందికి సూచించారు. అనంతరం గర్భిణితో మాట్లాడారు. ఈయన వెంట ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.

లోతట్టు ప్రాంతాల్లో వైద్యాధికారుల పర్యటన

మండలంలోని లోతట్టు ప్రాంతాలైన పాతాళమెరక, పల్లిపాలెం, కలవపూడి, మోడీ, ఎస్సీబోస్ కాలనీ గ్రామాలను కాళ్ల మండల వైద్యాధికారి డాక్టర్ సరాబు సునీల్ పర్యవేక్షించారు. సిబ్బందితో ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రథమ చికిత్స కేంద్రాలను పరిశీలించారు. ఫీవర్ సర్వే, శానిటేషన్, డోర్ టుడోర్ సర్వే, వాటర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సునీల్ మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులే రోల్ మోడల్



భారతీయ విద్యా భవన్స్ స్కూల్‌లో జేసీ రాహుల్ కుమార్‌రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం



ఉపాధ్యాయులను సత్కరిస్తున్న దృశ్యం



ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించిన దృశ్యం

భీమవరం: విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను రోల్ మోడల్‌గా తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి అన్నారు. భీమవరం భారతీయ విద్యాభవన్స్ స్కూల్‌లో నిర్వహించిన గురుపూజోత్సవంలో గురువారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తాను ఐఏఎస్ కావడానికి మూలం తల్లిదండ్రులు, టీచర్స్ అని అన్నారు. అనంతరం రాహుల్ కుమార్‌రెడ్డిని స్కూల్ యాజమాన్యం సత్కరించింది. కార్యక్రమంలో యూకే విశ్వనాథరాజు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ చైర్మన్ రామరాజు, కార్యదర్శి కొత్త శ్రీనివాస్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దేవీపద్మ, హెడ్ మిస్టర్ సీకే షీలా, పైడిరాజు, ఆర్‌కే రాజు, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావమే కీర్తి కిరీటం

ఆకివీడు: అంకిత భావమే ఉపాధ్యాయులకు కీర్తి, కిరీటం అని లయన్స్ జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ ఎమ్వీ. సూర్యనారాయణరాజు చెప్పారు. స్థానిక లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం లయన్స్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుడి చేతుల మీదుగానే సమాజంలోకి పౌరులు వస్తారన్నారు. ఉత్తమ పౌరులను అందించేందుకు ప్రతీ ఉపాధ్యాయుడూ కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా 16 మంది ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్‌ల ప్రతినిధులు సత్కరించారు. శ్రీరంగరాయ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన విద్యార్థి బీ.జీవన్ కుమార్ తన చదువు నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయాలని కోరడంతో ఐదేళ్ల పూర్తి చదువుకు చిలుకూరి కృష్ణంరాజు పూర్తి బాధ్యత వహిస్తానని ప్రకటించారు. ఏడాదికి రూ. 85 వేలు చొప్పున ఐదేళ్లు అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థికి జుంగా దాస్, గోల్డెన్ ఆక్వా లయన్స్ క్లబ్ రూ.10 వేలు చొప్పున, గొంట్లా కృష్ణమూర్తి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు వీవీ కృష్ణంరాజు, మద్రివాడ శ్రీనివాసరావు, గొంట్లా సత్యనారాయణ, రామ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజయాలే అధ్యాపకులకు కీర్తి

భీమవరం: విద్యార్థులు సాధించిన విజయాలు అధ్యాపకులకు కీర్తి, ఎంతో ఆనందాన్ని కలిగిస్తాయని భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు అన్నారు. కళాశాల కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ విద్యార్థి బృందం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి సీఎస్సీ హెడ్ డాక్టర్ వి.చంద్రశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ నిపుణులు డాక్టర్ సి.నాగబాబేశ్వరరావులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఏఐఎంఎల్ విభాగం ఇంచార్జ్ హెడ్ డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణంరాజు, డాక్టర్ మహేష్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భీమవరం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర బధిరుల పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులను శ్రీ విజ్ఞాన వేదిక, జిల్లా సర్వోదయ మండలి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.తిరుమలరావు, చెరుకువాడ రంగసాయి, గాదిరాజు రంగరాజు, జిల్లా సర్వోదయ మండలి కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు, మంతెన రామలింగరాజు కాంతమ్మ ట్రస్ట్ చైర్ పర్సన్ సీహెచ్ ఝాన్సీ జ్యోతి, టి.తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచానికి దిక్సూచి ఉపాధ్యాయుడే

ఉండి: ప్రపంచ మేధావులను తయారు చేసి, ప్రపంచానికి దిక్సూచీ ఉపాధ్యాయుడేనని ఉండి లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు అన్నారు. గురువారం ఉండి శశి ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బీవీఆర్‌కేఎస్ సుబ్బరాజు సౌజన్యంతో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో క్లబ్ మండల ముఖ్య పరిపాలన అధికారి రుద్రరాజు నరసరాజు, బొండాడ కేశవ, ఎస్.కాశీ విశ్వేశ్వరరావు, కాగిత మహంకాళి, బీహెచ్ హరనాథరాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, పాల్గొన్నారు.

సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులు

పాలకోడేరు: సమాజ మార్గదర్శకులు ఉపాధ్యాయులని ఎంపీడీవో నూకల మురళి గంగాధరరావు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో పి.నాగరాజు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు .

వీరవాసరం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురుపూజోత్సవ వేడుకలు గురువారం అత్యంత వేడుకగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, మండల విద్యాశాఖ అధికారి శ్రీమన్నారాయణ, ఎంపీడీవో టి.పార్థసారథి, వైస్ ఎంపీపీ అడ్డాల శ్రీరామ్ చంద్రమూర్తి, గుండా రామకృష్ణ, జీవీవీ రామానుజరావు, దేవిరెడ్డి పుల్లారావు పాల్గొన్నారు.

కదిలిన యంత్రాంగం



పెదఅమిరంలో సమస్యాత్మక ప్రదేశాన్ని పరిశీలిస్తున్న అధికారులు

సాక్షి స్పందన

కాళ్ల: పంట కాలువలోని ముంపు నీరు మురుగు కాలువలోకి వెళ్లకుండా అడ్డుకట్ట వేశారంటూ గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుపై గురువారం మండల స్థాయి అధికారులు సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ నెల 3న సాక్షిలో ప్రచురించిన కాగితాల్లోనే పరిష్కారం తొలగని అడ్డుకట్ట కథనానికి అధికారులు స్పందించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ నాగార్జున, పంచాయతీ, రెవెన్యూ, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖల అధికారులు సమస్యాత్మక ప్రాంతాన్ని పరిశీలించారు. సమస్యపై ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఇన్‌చార్జి తహసీల్దార్ తెలిపారు.

వరద బాధితులను ఆదుకోవాలి

భీమవరం అర్బన్: విజయవాడ వరద బాధితులను మానవతా దృక్పథంతో ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలని సీపీఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. భీమవరం మండలంలోని తోకతిప్ప, గొల్లవానితిప్ప గ్రామాలలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం షాపులు, సెంటర్‌లలో వరద బాధితులకు సహాయార్థం విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు బొడ్డు లక్ష్మీ పతి, తిరుమాని నాగేశ్వరరావు, తోటి శుభాకర్‌రావు, పొన్నాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఐఎంఏ వితరణ

ఆకివీడు: విజయవాడ వరద బాధితులకు ఐఎంఏ స్థానిక శాఖ రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేసింది. బాధితులకు దుప్పట్లు, దుస్తులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రత్యేక వాహనంలో ప్యాకింగ్ చేసి పంపించారు. ఐఎంఏ ఆకివీడు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ కవిత, కార్యదర్శి డాక్టర్ కె.మహేష్ వర్మ, కోశాధికారి డాక్టర్ బిలాల్, వైద్యులు పాల్గొన్నారు.

జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో..

ఉండి: విజయవాడలో వరద ఉధృతికి అల్లాడుతున్న వారికి ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారానికి చెందిన జైభీమ్ యూత్, ట్రినిటీ లూథరన్ చర్చ్ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం గ్రామం నుంచి వ్యాన్ ద్వారా పాలు, పండ్లు, బ్రెడ్స్ తీసుకొని వెళ్లిన ప్రతినిధులు విజయవాడ జక్కంపూడిలోని వైఎస్సార్ కాలనీలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జైభీమ్, ట్రినిటీ లూథరన్ చర్చ్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన సదస్సు



అంగన్‌వాడీ కేంద్రంలో ప్రదర్శన చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

కాళ్ల: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహిస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె.సూర్య కుమారి తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వీరవాసరం: పౌష్టికాహార మాసోత్సవాలలో భాగంగా మహిళాభివృది శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం వీరవాసరం వెలమపేట పెదవీధిలో పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరోజిని, ఎంఎల్‌హెచ్‌వీ సుమతీ లక్ష్మి, ఆశ వర్కర్ తులసి అంగన్వాడీ టీచర్స్ నాగరత్నం ,ఝాన్సీరాణి వరలక్ష్మి, శాంతకుమారి అన్నపూర్ణ సహాయకురాలు మహా లక్ష్మి పాల్గొన్నారు.

భీమవరం అర్బన్: గర్భిణులు, బాలింతలు విధిగా పౌష్టికాహారం తీసుకోవడంతో రక్తహీనత దూరమై పరిపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు, ఎంపీటీసీ ఆరేటి వాసు అన్నారు. కార్యక్రమంలో వజ్రకుమారి, దుర్గ, అన్నపూర్ణ, కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిట్టి చిత్రాల్లో గట్టి సందేశం



ఆర్ట్ ఉపాధ్యాయుడు వేసిన అబ్దుల్ కలాం చిత్రం

ఆకివీడు: ఆయన వేసిన చిత్రాలు ఆలోచింపజేస్తాయి. సృజనాత్మకతతో గీసిన ప్రతీ చిత్రం సందేశాత్మకంగా ఉంటుంది. సమాజాన్ని మేలుకొల్పే చిత్రాలతో పాటు ప్రముఖుల చిత్రాలు, గిరిజన, నృత్య కళాకారుల చిత్రాల వంటివి ఎన్నో ఆయన కుంచె నుంచి జాలువారాయి. చెరుకుమిల్లి గ్రామానికి చెందిన టి.వీరభద్రాచార్యులు (చిట్టి) ప్రథమంలో ఆయనకు ఆర్ట్ జీవన భృతిగా ఉండేది. 2013లో డ్రాయింగ్ ఉపాధ్యాయుడిగా మండలంలోని అయిభీమవరంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో చేరారు. ప్రస్తుతం అదే పాఠశాలలో పని చేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు.

చవితి పండుగులకు అనుమతి తీసుకోవాలి

ఉండి: మట్టి ప్రతిమలను వాడితే పర్యావరణం మనల్ని కాపాడుతుందని ఉండి ఎస్ఐ నశీరుల్లా తెలిపారు. ఉండి ఎంపీడీవో కార్యాలయంలో చవితి పండుగ నిర్వహకులతో అవగాహనా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చవితి ఉత్సవాలకు ఉత్సవ కమిటీ ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. రోడ్లపై రాకపోకలకు ఎటువంటి ఆటంకం కలగకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలి. నిమజ్జనానికి సంబంధించి రూట్ మ్యాప్ ముందుగానే తెలియజేయాలి. ఊరేగింపుల్లో బాణాసంచాలు ఉపయోగించకుండా, ట్రాఫిక్ అంతరాయం కలగకుండా శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ రవీంద్ర, తహసీల్దార్ నాగార్జున, విద్యుత్‌శాఖ జేఈ దండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.